RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

సోమవారం, మే 09 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 238

## తెలుగు రాష్ట్రాలకు వర్షం అలర్ట్..

**హైదరాబాద్ :** దక్షిణ మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర అంతరగత కర్ణాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర ్ప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడింది. దీని ప్రభావంతో తెలంగాణలో పశ్చిమ, వాయువ్య దిశల గాలులు వీస్తున్నాయి. ఈ రోజు తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో.. హైదరాబాద్, జూన్ 8: ఓవైపు ఎండలు.. మరోవైపు వానలు.. తెలుగు రాష్ట్రాల్లో చిత్ర విచిత్ర వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర అంతరగత కర్ణాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడింది. దీని ప్రభావంతో తెలంగాణలో పశ్చిమ, వాయువ్య దిశల గాలులు వీస్తున్నాయి. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసే అవకాశం.



# తెలంగాణ కేబినెట్‌లోకి ముగ్గురు మంత్రులు..

## రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం

**హైదరాబాద్, జూన్ 8 :** తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై 17 నెలలుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆదివారం నాడు జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ప్రస్తుత మంత్రివర్గంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు 12 మంది మంత్రులుగా కొనసాగుతున్నారు. మరో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటిలో ఇవాళ ముగ్గురిని భర్తీ చేశారు. మార్పు చేర్పులతో ఐదు బెర్తులు పూరించాలని తొలుత భావించినా, సామాజిక వర్గ సమీకరణాల నేపథ్యంలో ఇప్పుడు ముగ్గురి పేర్లకు ఆమోదం లభించినట్టు తెలిసింది. ఉత్కంఠత తర్వాత వివేక్‌కు చోటు!

మంత్రివర్గ విస్తరణలో మొదట్నుంచి జి.వివేక్ వెంకటస్వామి పేరు వినిపిస్తూనే ఉంది. అయితే శనివారం ఉదయం అనూహ్యంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. వివేక్ కుటుంబం నుంచి ఇప్పటికే ముగ్గురికి పదవులు ఇవ్వడంతో మళ్లీ వారికే ఇస్తే ప్రజల్లోకి ప్రతికూల సంకేతాలు వెళ్తాయని పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ అభ్యంతరం వ్యక్తంచేసినట్టు తెలిసింది. దీంతో గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. తనకు అవకాశం ఇవ్వకుంటే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుందని వివేక్ హెచ్చరించినట్టు తెలిసింది. మీడియాతోపాటు ఆర్థికంగా బలంగా ఉన్న ఆయన కుటుంబాన్ని వదులుకోవడం ఇష్టంలేని అధిష్ఠానం మధ్యేమార్గంగా వివేక్‌కు స్పీకర్ పదవి ఆఫర్ చేసినట్టు సమాచారం. అయితే, తనకు మంత్రి పదవి తప్ప మరేమీ వద్దని ఆయన కరాఖండిగా చెప్పినట్టు తెలిసింది. దీంతో ఆయనే మంత్రి పదవిని ఖరారు చేశారు.

**బీసీ కోటాలో వాకిటి.. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్**


బీసీ సామాజిక వర్గం నుంచి ఒకరికి అవకాశం ఉన్న నేపథ్యంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దాదాపు ఖరారైనట్టు తెలిసింది. అసలైన మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర రాజనర్సింహ మంత్రివర్గంలో ఉన్నారు.

మాదిగ ఎమ్మెల్యేలంతా శనివారం మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. మీనాక్షి నటరాజన్‌తోనూ మాట్లాడినట్టు తెలిసింది. నాలుగో బెర్తు నింపితే కచ్చితంగా మాదిగలకు అవకాశం ఇస్తామని వారు హామీ ఇచ్చినట్టు తెలిసింది.

# దేశంలో కరోనా పంజా..!

## 6వేల మార్క్‌ని దాటిన యాక్టివ్ కేసులు..!

**న్యూఢిల్లీ :** దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6వేల మార్క్‌ని దాటింది. గత 24గంటల్లో ఆరుగురు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 1950 కేసులున్నాయి. గత 24 గంటల్లో 144 కేసులు పెరిగాయి. ఆ తర్వాత గుజరాత్ రెండోస్థానంలో ఉన్నది. ఈ రాష్ట్రంలో 822 కేసులు ఉండగా.. ఢిల్లీలో 686, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఉత్తరప్రదేశ్‌లో 219, తమిళనాడులో 194, రాజస్థాన్‌లో 132, హర్యానాలో 102 కరోనా కేసులు గుర్తించారు. 24 గంటల్లో కేరళలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు 51 సంవత్సరాల వయసు ఉండగా.. మరొకరికి 64, మూడో వ్యక్తికి 92 సంవత్సరాలు. ఈ ముగ్గురు ఇప్పటికే పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే, కర్నాటకలోనూ ఇద్దరు కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయారు. వీరికి సైతం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.. తమిళనాడులో 42 ఏళ్ల వ్యక్తి కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. గత 48 గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు దాటాయి. ఓ వైపు కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సౌకర్యాల స్థాయి సంసిద్ధతను తనిఖీ చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నది. ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన




మందుల లభ్యతను నిర్ధారించేందుకు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత్‌లో 6,133 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా కేసులు తేలికపాటివి లక్షనాలు ఉన్నాయని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు సంభవించాయి.

# దత్తాత్రేయుది పేరుకు హిందుత్వం

## - మతం భారతీయం - చంద్రబాబు




**హైదరాబాద్:** హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయది పేరుకు హిందుత్వం మతం భారతీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలయ్ బలయ్ అంటే జ్ఞాపకం వచ్చేది దత్తాత్రేయ అని అభివర్ణించారుదత్తాత్రేయ కోరుకున్నది జనహితం%ౌ% ఆయనది లౌకికవాదమని కొనియాడారు. లేఖలు రాయడంలో దత్తాత్రేయ అంబాసిడర్‌గా నిలిచారని సీఎం ప్రశంసించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగింది. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దత్తాత్రేయ పుస్తకం రచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, ఏపీ గవర్నర్ నజీర్, ఏపీ మంత్రి సత్యకుమార్, పలు రాష్ట్రాల గవర్నర్లు, పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం దత్తాత్రేయ అని అన్నారు. దత్తాత్రేయను దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారన్నారు. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఎదిగారని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. "దత్తాత్రేయ కోరుకుంది జనహితం.. ఆయనది లౌకిక వాదం. ఆయన పాటించేది మత సామరస్యం. 'అలయ్ బలయ్' పేరుతో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తెచ్చారు. అందరినీ కలిపేందుకు వేదిక రూపొందించారు. ఆయనకు విరోధులు ఎవరూ ఉండరు. ఆయనకు ఏ రాజకీయ పార్టీ అనే వ్యత్యాసం ఉండదు. దత్తాత్రేయది ఆదర్శ రాజకీయ జీవితం. ప్రజాసమస్యలపై ప్రభుత్వాలు, సీఎంలకు లేఖలు రాశారు. లేఖలు రాయడంలో అంబాసిడర్‌గా నిలిచారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేశారు. ఉత్తర, దక్షిణ భారత్ ప్రజలతో ఆయన మమేకమయ్యారు" అని చంద్రబాబు తెలిపారు

**రాజకీయాల్లో నీతి, నిజాయితీ - సిద్ధాంతాలు ముఖ్యం: వెంకయ్య**

బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ రచించారని తెలిపారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ%ౌ% సిద్ధాంతాలు ముఖ్యమని ఉద్ఘాటించారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. రాజకీయ విమర్శలు సంస్కారవంతంగా ఉండాలని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే వారికి ఎన్నికల్లో సరైన జవాబివ్వాలని వెంకయ్యనాయుడు తెలిపారు.

## తెలంగాణలో మూడురోజులు

# మోస్తరు వర్షాలు..



**హైదరాబాద్, జూన్ 8 :** తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, వనపర్తి, జోగులాంబ, వరంగల్‌తో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది.



### చేప ప్రసాదం పంపిణీ.. ప్రారంభించిన మంత్రి పొన్నం


**హైదరాబాద్, జూన్ 8 :** నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం బత్తిని సోదరుల చేపమందు ప్రసాదాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్, నాయకుడు మధుయాష్కీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. మృగశిర కార్తె రోజు చేపప్రసాదం తీసుకోవడం వల్ల అస్తమా తగ్గుతుందని చాలామంది నమ్ముతుంటారని తెలిపారు. రాత్రి 7గంటల వరకు 47వేల చేప పిల్లల విక్రయాలు జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీలో మెదక్ జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ (75) చేపమందు కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు వచ్చి క్యూలో నిల్చున్నాడు. ఆ సమయంలో ఆయనకు హార్ట్ స్ట్రోక్ వచ్చి పడిపోయాడు. వైద్య సిబ్బంది సీపీఆర్ చేయగా, అప్పటికే మృతి చెందాడు. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.



### ఏపీ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ టాపర్.. తెలంగాణ విద్యార్థులు

**హైదరాబాద్, జూన్ 8 :** ఏపీ ఎప్‌సెట్ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో ఇద్దరు చొప్పున నలుగురు రాష్ట్ర విద్యార్థులు టాప్–10లో నిలిచారు. ఇంజినీరింగ్ విభాగం స్టేట్ టాపర్‌గా హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన అవనగంటి అనిరుధ్‌రెడ్డి నిలిచాడు. హనుమకొండ జవహర్‌కాలనీకి చెందిన శాగంటి త్రిశూల్ 8వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో హైదరాబాద్‌లోని మదీనగూడకు చెందిన విద్యార్థి షణ్ముఖ నిశాంత్ అక్షింతల రెండో ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని సుబేదారికి చెందిన యంత్రపతి షణ్ముక్ నాలుగో ర్యాంకు సాధించాడు.

### ప్రభుత్వ లాంఛనాలతో మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు..



**హైదరాబాద్, జూన్ 8 :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో అంత్యక్రియలను మధ్యాహ్నం ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య నిర్వహించారు. గోపీనాథ్ అంతిమ సంస్కారాలకు బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. మాగంటి గోపీనాథ్ భౌతికకాయానికి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అంతకు ముందు గాల్లోకి మూడురౌండ్లు కాల్పులు జరిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు నేతలు అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు అంతిమయాత్రలో పాడెను మోశారుజూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అయిన మాగంటి గోపీనాథ్ ?గత మూడు రోజులుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్నారు. ఆదివారం ఉదయం వేకువ జామున 5.45 గంటల ప్రాంతంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో ఈ నెల 5న ఆయన ఏఐజీలో చేరారు. ఈ నెల 5న ఇంట్లో ఉన్న సమయంలో హఠాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. దాంతో వెంటనే కుటుంబీకులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు, ఎమ్మెల్యే కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్లు గుర్తించారు. దాంతో సీపీఆర్ చేయడంతో గుండె తిరిగి కొట్టుకుంది. నాడీ, బీపీ సాధారణ స్థితికి చేరడంతో ఐసీయూలో వెంటిలేటర్‌పైనే ఉంచి చికిత్స కొనసాగించారు. అయితే, గత కొద్దిరోజులుగా కిడ్నీ సంబంధిత సమస్యలతో గోపీనాథ్ బాధపడుతున్నారు. ఈక్రమంలో మూడు నెలల కిందట ఆయన ఏఐజీలోనే చేరి డయాలసిస్? చేయించుకున్నట్లు తెలిసింది. గుండెపోటు రావడంతో మూడురోజుల నుంచి చికిత్స పొందుతూనే ప్రాణాలు కోల్పోయారు.

# తిరుపతిలో వైభవంగా కొనసాగుతున్న గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు



**తిరుపతి :** తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజు ఆదివారం గోవిందరాజ స్వామి సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనమి చ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ వాహన సేవ సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించు కున్నారు.సూర్యుడు తేజోనిధి, సకలరోగ నివారకుడు, ప్రకృతికి చైతన్యప్రధాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధులు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయని అర్చకులు వెల్లడించారు.అనంతరం సతీసమేతంగా గోవిందరాజస్వామివారికి స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, చందనంతో స్వామివారికి అభిషేకం చేశారు.రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని వివరించారు. వాహన సేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏపీలో కూటమి ప్రభుత్వానికి విరుద్ధంగా కాగ్ నివేదికలు : వైఎస్ జగన్

**అమరావతి :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చెబుతున్న విషయాలకు పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలుచెబుతున్నాయని శనివారం ట్విటర్‌లో పేర్కొన్నారు. గత ఏప్రిల్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లు ఉన్నట్లుగా ప్రభుత్వం



ప్రకటన చేసిందని అయితే కాగ్ నివేదిక ప్రకారం 24.20శాతం తగ్గిందని ఆరోపించారు.వాస్తవ విషయాల నుంచి తప్పించుకోవడానికి కూటమి సర్కార్ మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని మండిపడ్డారు. గత సంవత్సరంతో పోల్చి పన్ను ఆదాయాలు, పన్నేతర ఆదాయాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తుందని విమర్శించారు.

# మృగశిర కార్తెతో చేవెళ్లలో చేపలకు భలే డిమాండ్



**చేవెళ్ల టౌన్, జూన్ 8:** మృగశిర కార్తెలో చేపలు తింటే మంచిదని పెద్దలు చెబుతుంటారు. దీంతో మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలో చేపల కొనుగోలు కోసం జనాలు పెద్దఎత్తున క్యూకట్టారు.మృగశిర కార్తె రోజు చేపల కూర తింటే శ్వాస సంబంధితమైన వ్యాధులు నియంత్రించడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నమ్మకం. ఉబ్బసం, ఆయాసం ఉన్నవారికి ఇవాళ చేపలు తినడం ఎంతో మంచిదని అంటారు. దీంతో చేపల మార్కెట్‌లో రద్దీ పెరిగింది. డిమాండ్ ఎక్కువ కావడంతో ఇవాళ చేపల ధరలను విపరీతంగా పెంచేశారు. చేపలు కిలో రూ.200 నుంచి 250 వరకు పెంచేశారు. మృగశిర కార్తె ప్రారంభంతో పాటు ఆదివారం కావడంతో చేపల ధరలతో పాటు చికెన్ ధరలకు కూడా రెక్కలొచ్చాయి. ఇవాళ కిలో చికెన్ రూ.300 కాగా, నాటు కోడి కిలో రూ.700 వరకు పలికింది.


# పెళ్లి నుంచి ఇద్దరు బాలికలు కిడ్నాప్.. వారిపై నలుగురు సామూహిక అత్యాచారం

**భువనేశ్వర్:** పెళ్లి వేడుకలో పాల్గొన్న ఇద్దరు బాలికలను ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. వారిని జనం లేని ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడకు మరో ఇద్దరు వ్యక్తులు వచ్చారు. నలుగురు వ్యక్తులు కలిసి ఇద్దరు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఒడిశాలోని గంజాం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 3న జరిగిన




పెళ్లి వేడుకలో 14, 15 ఏళ్ల వయస్సున్న ఇద్దరు బాలికలు పాల్గొన్నారు. ఒక బాలికకు తెలిసిన వ్యక్తితోపాటు మరో వ్యక్తి వారిని మభ్యపెట్టి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడకు మరో ఇద్దరు వ్యక్తులు చేరుకున్నారు. నలుగురు కలిసి ఇద్దరు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు.కాగా, బాలికల కోసం వెతికిన కుటుంబ సభ్యులు జనం లేని ప్రాంతంలో వారిని గుర్తించారు. వారిపై లైంగిక దాడి జరిగినట్లు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన నలుగురు నిందితులు విశాఖపట్నం పారిపోతుండగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత.. ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్




**ఇంఫాల్:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెయితీ తెగకు చెందిన వాలంటీర్ గ్రూప్ అరంబాయ్ టెంగోల్ నాయకుడు కానన్ సింగ్‌ను పోలీసులు ఇంఫాల్‌లో శనివారం అరెస్టు చేశారు. దీంతో మెయితీ తెగకు చెందిన యువత పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి నిరసనకు దిగారు. షాపులను ధ్వంసం చేయడంతోపాటు రోడ్లపై టైర్లను కాల్చివేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కానన్ సింగ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఇంఫాల్‌లోని క్వాకైథల్ ప్రాంతంలో తుపాకీ చప్పుళ్లు వినిపించాయని పలువురు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కాగా, తాజా ఉద్రిక్తల నేపథ్యంలో శనివారం రాత్రి 11.45 గంటల నుంచి ఐదు లోయ జిల్లాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ ఆంక్షలు ఐదు రోజులపాటు అమల్లో ఉంటాయని పేర్కొంది. శాంతిభద్రతల దృష్ట్యా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కాక్చింగ్ జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను సస్పెండ్ చేసినట్లు తెలిపింది.

# అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో ఆస్ట్రేలియా బృందం

**కీసర, జూన్ 8:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అంబేద్కర్ సంఘం నేతలు కృషి చేయడం చాలా అభినందనీయమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండల కేంద్రంలో ఆదివారం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 175వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చామకూర మల్లారెడ్డితో పాటు ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్స్, పార్లమెంట్ సెక్రటరీలు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో బోనాలు, బతుకమ్మలతో ఆస్ట్రేలియా బృందానికి కీసర మహిళ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఆస్ట్రేలియా షీనా వాట్ ఎంపీకి మల్లారెడ్డి బతుకమ్మను ఎత్తారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్, పార్లమెంట్ సెక్రటరీలు ఇండియాకు వచ్చి కీసరలోని అంబేద్కర్‌కు జ్ఞానమాలను సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మండల అంబేద్కర్ అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌లు ఆస్ట్రేలియా బృందానికి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి స్వచ్ఛంద సంస్థ చైర్మన్, ఆస్ట్రేలియా డెలిగేషన్ కన్వీనర్ గుర్రం శ్రీధర్‌రెడ్డి, ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్స్ పాలిన్ రిచర్డ్స్, పార్లమెంట్ సెక్రటరీ బెలిండా విల్సన్, జూలియన్ ఆడిసన్, అనిల్ కొలన్, మండల నేతలు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, గుర్రం మల్లారెడ్డి, సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో పూజలు

ఆస్ట్రేలియో బృందం వారంతా కీసరలో అంబేద్కర్‌కు జ్ఞానమాల అనంతరం కీసరగుట్టకు వెళ్లి స్వామివారి కి ప్రత్యేక పూజ



కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వారిని శాలువలతో ఘనంగా సత్కారించారు.

# రైతు మిత్ర పంటల యజమాన్య సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం : కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల రూరల్ జూన్ 8 :** రైతుల సంక్షేమానికి కీలకమైన రైతు మిత్ర ఫార్మర్ ఫ్రెండ్ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో మాత్రమే ప్రత్యేకంగా ప్రారంభించబడుతుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి పంటల సమస్యలకు సమగ్ర పరిష్కారం అందించనున్నారు.రైతు మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతీ సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు వ్యవసాయ డివిజన్ హెడ్ క్వార్టర్స్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం జగిత్యాల, ధర్మపురి, మెట్‌పల్లిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా రైతులు తమ పంటల నిర్వహణ, మృత్తిక, నీటి వనరుల,



చీడపీడల వంటి అంశాలపై నిపుణుల మార్గదర్శకంలో పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుంది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పంటలకు సంబంధిత సమస్యల సమగ్ర పరిష్కారం అవసరాన్ని బట్టి ప్రత్యేక సలహాలు అందించను న్నారు. నిపుణుల ప్రత్యక్ష మార్గనిర్దేశం ద్వారా రైతులకు అవగాహన పెంపొందించబడుతుంది. కార్యచరణ విధానంపై ప్రతి సోమవారం ఇద్దరూ లేదా ముగ్గురు శాస్త్రవేత్తలతో, రైతులతో వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా సమావేశం అవుతారు.రైతుల సమస్యల రికార్డులను ప్రామాణికంగా నిర్వహించడమే కాకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది ఈ పైలెట్ ప్రాజెక్టు తేది 9 .6 .2025 జిల్లాలోని ప్రతి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ADA) (R) కార్యాలయంలో ప్రారంభమవుతుంది రైతులందరి అవకాశం ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# కీసర వార్డు కార్యాలయం మార్చితే సహించేది లేదు కీసరలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా

**కీసర, జూన్ 8:** మేడ్చల్ మల్కాజిగిరి కీసరలోని వార్డు కార్యాలయాన్ని కీసర నుంచి మార్చితే సహించేది లేదని పలు రాజకీయ పార్టీల నేతలు హెచ్చరించారు. వార్డు కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి మార్చవద్దంటూ కీసరలోని ప్రధాన చౌరస్తాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం నాడు పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కీసరను ప్రత్యేక మున్సిపాలిటీ చేయాలని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నోసార్లు విన్నవించుకున్నప్పటికీ పట్టించు కోలేదని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏకంగా కీసరను తీసుకెళ్లి దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనం చేసి పెద్ద తప్పు చేశారని అన్నారు. దీనివల్ల కీసరకు ఎలాంటి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వార్డు కార్యాలయాన్ని కీసర నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పందించి వార్డు కార్యాలయం కీసరలోనే ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు విమర్శలపై హరీష్‌రావు కౌంటర్

మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఇప్పటికైనా..కాళేశ్వరంపై ప్రభుత్వం చేస్తున్న విమర్శలకు పిన్ టు పిన్.. కౌంటర్ ఇచ్చారు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరంపై క్లారిటీగా వివరించారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణకు జీవధార లాంటిదన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదన్నారు. కాళేశ్వరం అంటే.. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు అన్నారు. 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 240 టీఎంసీల నీటి వినియోగం ఇవన్నీ కాళేశ్వరంలో భాగమన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నాయని, 2 పిల్లర్లు కుంగితే, ప్రాజెక్ట్ మొత్తం కుంగినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని



మండిపడ్డారు హరీష్.8 ఏళ్లలో కనీసం అనుమతులు తేలేదు: 2007లో ప్రాణహిత చేవేళ్లకు శంకుస్థాపన చేసి.. నాలుగేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్న కాంగ్రెస్.. 8 ఏళ్లలో కనీసం ప్రాజెక్ట్‌కు అనుమతులు తేలేదని విమర్శించారు హరీష్‌రావు. కాళేశ్వరంతో అనేక చెరువులు, చెక్ డ్యాంలు నింపామన్నారు. కాళేశ్వరం నీళ్లతోనే తెలంగాణలో సాగు పెరిగిందని చెప్పారు.కాళేశ్వరంపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని టీవీ9తో చెప్పారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. ఏడాదికి 10 టీఎంసీలకు మించి వాడుకోలేదని, 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను పక్కన పెట్టి..లక్ష కోట్లు వృధా చేసి కాళేశ్వరం కట్టారని విమర్శించారు.ఇదిలా ఉండగా, మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం మానుకోవాలన్నారు హరీష్‌రావు. కాళేశ్వరంతో తెలంగాణకు మేలు జరిగిందని బీఆర్ఎస్ అంటుంటే.. కాళేశ్వరంతో ఉపయోగమే లేదని, పైగా ప్రాణహిత-చేవేళ్ల కట్టకుండా నష్టం చేశారని కాంగ్రెస్ అంటోంది. మొత్తానికి కాళేశ్వరం మంటలు ఇప్పట్లో చల్లారేలా లేవు. కాళేశ్వరం కమిషన్ ముందు హరీశ్, కేసీఆర్ విచారణకు హాజరైన తర్వాత.. ఇంకేం జరుగుతుందోనని ఉత్కంఠగా మారింది.

# కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డికి షాక్.. 20 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లోకి!


**బొంరాస్ పేట:** సీఎం రేవంత్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గంలో షాక్ తగిలింది. దుద్యాల మండలం కుదురుమళ్ల గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డవారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అన్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. పార్టీని అంటిపెట్టుకుని ఉండి, ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కష్టపడిన వారికి ప్రతిచోట అవమానం జరిగిందని పేర్కొన్నారు. ఆ అవమానాలు భరించలేకనే ఆ పార్టీని వీడినట్లు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల్లో ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.రాబోయే స్థానిక సంస్థల్లో అన్ని సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో మనమే గెలవబోతున్నామని తెలిపారు. కాగా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నరసింహారెడ్డి, వెంకటప్ప, శివరాజా, వెంకటేశ్, బాబు, పెద్ద లక్ష్మణ్, నరసింహ,



రాఘవేంద్ర, గోపాల్, గోవింద్ తదితరులు ఉన్నారు.

# దేశంలో కరోనా పంజా..! 6వేల మార్క్‌ని దాటిన యాక్టివ్ కేసులు..!

దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6వేల మార్క్‌ని దాటింది. గత 24గంటల్లో ఆరుగురు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 1950 కేసులున్నాయి. గత 24 గంటల్లో 144 కేసులు పెరిగాయి. ఆ తర్వాత గుజరాత్ రెండోస్థానంలో ఉన్నది. ఈ రాష్ట్రంలో 822 కేసులు ఉండగా.. ఢిల్లీలో 686, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఉత్తరప్రదేశ్‌లో 219, తమిళనాడులో 194, రాజస్థాన్‌లో 132, హర్యానాలో 102 కరోనా కేసులు గుర్తించారు. 24 గంటల్లో కేరళలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు 51 సంవత్సరాల వయసు ఉండగా.. మరొకరికి 64, మూడో వ్యక్తికి 92 సంవత్సరాలు. ఈ ముగ్గురు ఇప్పటికే పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే, కర్నాటకలోనూ ఇద్దరు కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయారు.వీరికి సైతం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.. తమిళనాడులో 42 ఏళ్ల వ్యక్తి కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. గత 48




గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు దాటాయి. ఓ వైపు కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సౌకర్యాల స్థాయి సంసిద్ధతను తనిఖీ చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నది. ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించేందుకు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత్‌లో 6,133 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా కేసులు తేలికపాటివి లక్షణాలు ఉన్నాయని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు సంభవించాయి.

# కాంగ్రెసోళ్లకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై విమర్శలు..
## విచారణకు అధికారుల ఆదేశం!



**మేడ్చల్, జూన్8):** కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయనే ప్రచారం నేపథ్యంలో అధికారులు చర్యలకు దిగారు. ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులు జరిగేలా విచారణ చేయనున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఎంపిక చేసిన 216 మంది లబ్ధిదారుల్లో అర్హులు కాని కాంగ్రెస్ నాయకులు, అనుచరులు, బంధుమిత్రులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఏకంగా మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనం ఉండటం వల్లే అర్హులకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న క్రమంలో ఇక్కడే దీనికి ఫుల్‌స్టాప్ పెట్టేలా విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పుడు ఇలా ఉంటే ముందు ముందు ఎలా ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపులో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉంటే ముందు ముందు ఎలా అని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పూర్తి స్థాయిలో ఇంకా ఇందిరమ్మ పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రారంభం కాకుండానే కాంగ్రెసోళ్లకే పథకాలను వర్తింపజేస్తే పరిస్థితి ఏమిటని దరఖాస్తుదారుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలు ఉండగా ఇందులో మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమైన విషయం విదితమే. మూడు నియోజకవర్గాలలో దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉంటే ఈ పథకం నీరుగారి పోనుందన్న విమర్శలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక కాంగ్రెస్ నాయకులు జోక్యం లేకుండా చూడాల్సిన అవసరం అధికారులకు ఉందని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 1.42 లక్షల దరఖాస్తులు రాగా మరికొందరు ఇప్పటికే ఇంకా దరఖాస్తులను ఇస్తూనే ఉన్నారు. మొదటి విడతలో మాత్రం నియోజకవర్గానికి 3,500 మంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. లక్షలో వచ్చిన దరఖాస్తుదారులకు ఏ మేరకు ఇందిరమ్మ ఇండ్లను వర్తింపజేస్తారన్నాది ప్రశ్నర్థకరంగా మారింది.

# మాగంటి గోపీనాథ్ మృతిపట్ల ప్రముఖుల సంతాపం..

**హైదరాబాద్:**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపట్ల మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కవిత సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతి పట్ల మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గోపీనాథ్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తనను తీవ్రంగా బాధించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మాగంటి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులు మనో ధైర్యంతో ముందుకు సాగాలని..వారికి భగవంతుడు ధైర్యాన్ని, శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థించారు.కింది స్థాయి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన గోపీనాథ్.. ఎమ్మెల్యేగా ఎదిగారని మంత్రి పొన్నం ప్రభా కర్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు తుదిశ్వాస విడిచారన్నారు. ఆయన మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలిపారు.జూబ్లీహీల్స్ ఎమ్మెల్యే మాగంటి



గోపీనాథ్ మృతిపట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతాపా తెలిపారు. మాగంటి గోపీనాథ్ గుండెపోటుతో కన్నుమూశారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. తెలంగాణ ఏర్పడిన నాటినుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజల తలలో నాలుకగా నిలిచారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవం తుడిని ప్రార్థిస్తూ.. కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆయన అకాల మరణం హైదరాబాద్ నగర ప్రజలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, శోఖార్తులైన వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన గోపినాథ్ మరణ వార్త తెలుసుకొని ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవం తుడిని ప్రార్థిస్తు, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు .ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హఠాన్మరణం పట్ల సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సహచర ఎమ్మెల్యే మరణం బాధ కలిగించిందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగా మంచి సంబంధాలు ఉన్నాయని, ఈ మధ్యకాలం లోనే ఇంటికి రావాలని కూడా ఆహ్వానించారని గుర్తుచేసుకున్నా రు. మాగంటి గోపీనాథ్ చిన్న వయసులోనే ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి ప్రవేశించి విద్యార్థి యువజన నాయకుడుగా అంచలంచలుగా ఎదిగినారన్నారు. మూడుసార్లు శాసనసభ్యులు గా ఎన్నికైనారని గుర్తు చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆకస్మిక మృతిపై శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


# రాజన్న కోడెల మృతిలో ప్రథమ ముద్దాయి మంత్రి కొండా సురేఖ..
## ప్రతీ నెలా రూ.5 లక్షల గడ్డిస్కాం : చల్మెడ లక్ష్మీనరసింహారావు



**వేములవాడ, జూన్ 8:** వేములవాడ రాజన్న కోడెల మృతిలో ప్రథమ ముద్దాయి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించిన కోడేలు అధికారిక లెక్కల ప్రకారం 33 మృతిచెందగా.. చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదివారం నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. తప్పంతా వారే చేసి ఎదుటివారిపై బురద జల్లినట్లుగా కొండా సురేఖ తీరు ఉందని ఆయన విమర్శించారు. కలెక్టర్ కన్వీనర్ గా ఉండి ఒక్కో రైతుకు పక్కాగా వివరాలు తీసుకొని నిబంధన ప్రకారం రెండు కోడెలను మాత్రమే ఇవ్వాలని నిర్ణయించగా దేవాదాయ శాఖ మంత్రి ఈ నిబంధనలను తుంగలో తొక్కిందన్నారు. తన సిఫారసు లేక ద్వారా గీసుకొండకు చెందిన రాంబాబు అనే వ్యక్తికి అక్రమ పద్ధతిలో అధికారులపై ఒత్తిడి తెచ్చి 60 కోడెలను ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇందులో 49 కోడలు మాయమైపోగా, అతనిపై గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై రాంబాబును జైలుకు వెళ్లిన విషయం కూడా మీడియాలో కథనాలు వచ్చాయని చూపారు.రాజన్న భక్తుల విశ్వాసానికి, నమ్మకానికి ప్రతీకైన కోడెలు మృత్యువాత పడటంలో ప్రధాన మొదటి ముద్దాయి మంత్రి సురేఖనేనని విమర్శించారు. దీంతో డిసెంబర్ మాసం నుండి కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా రాజన్న గోశాలలో 500 ఉండాల్సిన చోట 1300 చేరాయని అన్నారు. ఇక్కడ అసలైన రాజకీయం ఎవరు చేస్తున్నారో ఆలోచించాలన్నారు. గత ప్రభుత్వం ఏడాదికి 100 కోట్ల రూపాయలు ఇస్తానని మోసానికి పాల్పడిందని మంత్రి సురేఖ ఆరోపించడంలో అర్థం లేదన్నారు. రాజన్న ఆలయానికి 30 ఎకరాలు సేకరించింది గత ప్రభుత్వమేనని గుర్తు చేశారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎకరం స్థలం కూడా సేకరించింది గత ప్రభుత్వమేనని గుర్తు చేశారు.వందల కోట్ల రూపాయలతో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలిపింది కూడా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మంత్రి సురేఖకు తెలువ కపోవడం దురదృష్టం అన్నారు. ఇప్పుడు రాజన్న ఆలయాన్ని చేపట్టే విస్తరణ కూడా గత ప్రభుత్వం సేకరించిన స్థలంలోనే అని కూడా తెలువకపోవడం ఆమె చేపడుతున్న మంత్రి పదవికి అర్థం లేదని గాటుగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా అవగాహన లేకుండా కోడెలు లంపి స్కిన్ డిసీజ్‌తో చచ్చిపోతున్నాయని తెలపడం ఆయనకు ఉన్న శ్రద్ధ ఏమిటో తెలిసిపోయిందని ఎద్దేవా చేశారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే సరైన పోషకాహారం అందక చనిపోతున్నాయని వెల్లడిస్తున్న కనీస వివరాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నా తీరు అధికారంలో ఉంటే చెప్పిందే చెల్లుబాట వుతుందనేది ఆయన తీరు ఉన్నట్లుగా విమర్శించారు.గత ప్రభుత్వం రూపొందించిన నమూనాలనే ప్రచారం చేసుకుంటున్నారువేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం రూపొందించిన నమూనాలు, అంచనాలతో కూడిన ఛాయాచిత్రాల అభివృద్ధి పేరుతో పత్రికల్లో వస్తున్న కథనాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సోషల్ మీడియాలో అభివృద్ధి అని ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. కనీసం ఇప్పటివరకు డీపీఆర్, నమూనాలను కూడా రూపొందించకుండా మీడియాలో వస్తున్న కథనాలను మాత్రం తాము చేయబోతు న్నట్లుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరి ఇలానే కొనసాగుతాయా లేవా అనేది కూడా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.జూన్ 15 నుండి ఆలయాన్ని మూసివేస్తామని భక్తుల్ని ఆగం చేశారు హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ వేదికగా సమావేశం నిర్వహించి జూన్ 15 నుండి రాజన్న ఆలయాన్ని బంద్ చేస్తామని ప్రకటించి భక్తులను ఆగం చేశారని విమర్శించారు. ఇక రాజన్న ఆలయం బంద్ అవుతుందన్న నేపథ్యంలో స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి నిత్యం 20 వేల నుండి 30 వేల మంది భక్తులు దర్శనానికి వస్తుండగా వారికి కనీస వసతి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గంటల తరబడి నిరీక్షించి క్యూ లైన్ లో భక్తులు పడిపోతున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రద్దీకి తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజన్న గోశాలలో గడ్డి స్కాం వేములవాడ రాజన్న ఆలయంలోని గోశాలలో ప్రతీ రోజు గడ్డి పశువులకు వేయకుండా అవినీతిపరులు స్కాంకు పాల్పడుతున్నారని చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. రోజుకు 10 టన్నుల చొప్పున గడ్డిని కోడెలకు అందించేందుకు టెండర్ ప్రక్రియ నిర్వహించారన్నారు. పది టన్నుల గడ్డిని అందజేయాలంటే కనీసం 25 ఎకరాల్లో పచ్చి గడ్డి వేసి ఉండాలన్నారు. సదర్ కాంట్రాక్టర్‌కు 8 ఎకరాల వరకే ఉన్నట్టుగా తనకు సమాచారం ఉందని, ఇందులో ప్రతిరోజు కేవలం రెండు టన్నులు మాత్రమే పచ్చి గడ్డి తెస్తూ మిగతా ఆరు టన్నులు కాగితాల్లోనే నమోదు అవుతున్నాయని ఆరోపించారు. సుమారు రోజు 16 వేల రూపాయలు, నెలకు దాదాపు 5 లక్షల రూపాయల వరకు గడ్డి కోడెలకు వేయకుండా స్కామ్ కు పాల్పడుతున్నారని ఆరోపించారు.సమగ్ర దర్యాప్తు జరిపించి కనీసం గడ్డినైనా సక్రమంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు ఎవరూ చేయడం లేదని, రాజన్న భక్తుల మనోభావాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కనీసం పశువులకు కడుపునిండా తిండి పెట్టాలని మాత్రమే తాము మాట్లాడుతున్నా మని.. ఇలాంటి విషయాలు కూడా మంత్రికి తెలియకపోవడం విడ్డూరమన్నారు. కోడెల మృతిలో బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని గడ్డిలో జరుగుతున్న స్కాంపై విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి, పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, జోగిని శంకర్, నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, ముద్రకోల వెంకటేశం, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, మల్లేశం, సత్యనారాయణ రెడ్డి, రాధా కిషన్ రావు, అనిల్ కుమార్, నరేష్ తదితరులు ఉన్నారు.

# బ్లాక్ బర్లీ రైతులకు వర్రీ.. గిట్టుబాటు ధరలేక ఆందోళన

ఏపీలో పొగాకు రైతుల కష్టాలు తీరడం లేదు. అధికార, విపక్షాల మధ్య విమర్శల దాడి పెరుగుతుందే తప్ప.. కొనుగోళ్లు మాత్రం జరగడం లేదని.. పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వైసీపీ అధినేత జగన్ ఈ నెల 11న.. పొదిలిలో పర్యటించనున్నారు.ఏపీలో పొగాకు రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. బ్లాక్ బర్లీ సాగు చేసిన రైతులు పంటకు గిట్టుబాటు ధర లేదంటున్నారు. ఎంతోకొంతకు అమ్ముకుందామని వెళ్తే.. గ్రేడింగ్ పేరుతో పొగాకు బేళ్లను వెనక్కి పంపుతున్నారని ఆవేదన చెందుతున్నారు. గిట్టుబాటు ధరకు పొగాకు కొనుగోళ్లు జరగడం లేదంటూ.. రైతు సంఘాల నేతలు కూడా మార్కెట్ యార్డుల్లో ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏడు కేంద్రాల్లో కొనుగోళ్లు జరుపుతామన్నా.. పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పొగాకు రైతులను పరామర్శించేందుకు సిద్ధమయ్యారు మాజీ



సీఎం, వైసీపీ అధినేత జగన్. ఈ నెల 11న ప్రకాశం జిల్లా పొదిలి మార్కెట్ యార్డుకు జగన్ వెళ్తారు. రైతుల సమస్యలు తెలుసుకుంటారు.పొగాకు కొనుగోళ్లపై ఇప్పటికే రివ్యూ చేసిన సీఎం చంద్రబాబు.. మార్క్ ఫెడ్‌కు 350 కోట్లు కేటాయించారు. సీఎం రివ్యూపై బ్రీఫింగ్ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు.. రాష్ట్రవ్యాప్తంగా 80వేల మెట్రిక్ టన్నులకు పైగా పొగాకు పండిందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనాలనీ సీఎం ఆదేశించారని చెప్పారు. పొగాకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. 12వేలకు ధర తగ్గకుండా.. చివరి పొగా బేళ్ల వరకు ప్రభుత్వం కొంటుందని భరోసా ఇచ్చారు మంత్రి అచ్చెన్నాయుడు.పొగాకు రైతుల పరిస్థితి ఏపీలో అరణ్య రోదనగా మారిందన్నారు మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు. జగన్ వస్తున్నారనే మొన్న ప్రెస్ మీట్ పెట్టి హడావుడి చేశారని, తర్వాత.. కొనుగోళ్లు జరగలేదని విమర్శించారు. కంపెనీలు సిండికేట్‌గా మారి.. రైతుల్ని మోసగిస్తున్నాయని చెప్పారు కారుమూరి. అంచనాలకు మించి నల్లబర్లీ పంటను పండించడంతోనే పొగాకు కొనుగోళ్లలో ఇబ్బందులు ఏర్పడ్డాయని ప్రభుత్వం చెబుతోంది. రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించాలని సూచనలు చేస్తుంది.

## బిజెపి హావేలీఘనపూర్ నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది




**హవేలీ ఘన్పూర్ మండలం జూన్ 8 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి:** బిజెపి హవేలీ ఘనపూర్ మండల కమిటీని మండల ముఖ్య అతిథి ప్రబారి బాలరాజు మరియు మండల అధ్యక్షుడు వదల పర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రకటించడం జరిగింది. మండల జనరల్ సెక్రెటరీగా ఎన్ శ్యామ్ నిజావాజీ ప్రభు మండల ఉపాధ్యక్షులుగా: ఎన్ బిక్షపతి, కే సాయి బాబా, కే సిద్ది రామ గౌడ్, ఈ రేఖ మండల కార్యదర్శిలు: వి మమతకే సురేందర్ గౌడ్, బి రాజు, ఆర్య నాయక్, లను కోశాధికారి గాసంజీవరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి శ్రీపాల్ రంజిత్ రెడ్డి బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

మెదక్ జిల్లా రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలు



**మెదక్ జిల్లా రామాయంపేట మండలం జూన్ 8 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి :** మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు తార్కానాలుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి



పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే సాధ్య పడుతుందని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ , సీజనల్ వ్యాధులపై రక్త నమూనాల సేకరణ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమగు మందులు నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## రామాయణపేట మండలం అక్కన్నపేట చౌక ధరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**రామాయంపేట మండలం జూన్ 8 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి :** ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అక్కన్నపేట చౌక ధరల రైస్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. బియ్యం నాణ్యతను ఈపాస్ డివైస్ లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ పని విధానాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా చర్యలుచేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
సోమవారం, జూన్ 09 2025

# మృగశిర కార్తె.. మార్కెట్‌లో చేపల కోసం క్యూకట్టిన జనం..



**హైదరాబాద్:** మృగశిర అనగానే గుర్తొచ్చేది చేపలు ఈ కార్తె మొదటి రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తున్నది. కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యానికి మంచి దని పెద్దలు చెబుతుంటారు. ప్రధానంగా ఉబ్బసం, ఆయాసం ఉన్నవారికి ఈ చేపలు ఎంతో మంచిది. దీంతో చేపల మార్కెట్లలో రద్దీ పెరిగింది. హైదరాబాద్‌లోని చేపట్ల మార్కెట్లన్నీ ప్రజలతో కిక్కిరిసిపోయాయి. ముషీరాబాద్ వద్ద రాంనగర్ చేపల మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నది. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపలకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. చేపల కోసం జనాలు క్యూకడుతున్నారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 24 గంటల సమయం



**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వారాంతపు సెలువు దినం తోపాటు తెలుగు రాష్ట్రాల్లో వేసవి సెలవులు ముగింపు దశకు వస్తుండడంతో వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. దీంతో తిరుమలలో ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు.టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 88,257 మంది భక్తులు దర్శించుకోగా 45,068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు.

# సహనం కోల్పోయిన ఆరోగ్య మంత్రి.. చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్



**పనాజి:** ఆరోగ్య మంత్రి సహనం కోల్పోయారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో)పై అందరి ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగక ఆ సీనియర్ డాక్టర్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఆ మంత్రి తీరుపై విమర్శలు వచ్చినప్పటికీ తన చర్యను ఆయన సమర్థించుకున్నారు. బీజేపీ పాలిత గోవాలో ఈ సంఘటన జరిగింది. ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే శనివారం ఆకస్మికంగా బాంబోలిమ్‌లోని గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌ను సందర్శించారు. క్యాజువాలిటీ వార్డులో తన అత్తపై డాక్టర్ అహంకారంగా ప్రవర్తించారన్న సీనియర్ జర్నలిస్ట్ ఆరోపణను మంత్రి ప్రస్తావించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో) డాక్టర్ రుద్రేష్ కుర్తికర్‌పై అందరి ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆ సీనియర్ డాక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని అక్కడికక్కడే ఆదేశించారు.కాగా, డ్యూటీలో ఉన్న సీఎంవోను తొలగించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే తీరును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తప్పుపట్టింది. అయితే తన చర్యను ఆ మంత్రి సమర్థించుకున్నారు. రోగి పట్ల ఆ వైద్యుడు అహంకారపూరితంగా ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. వైద్య సేవలు నిరాకరించిన రోగికి తాను అండగా నిలిచినట్లు చెప్పారు. అందుకే ఆ డాక్టర్‌తో తన ప్రవర్తనపై క్షమాపణ చెప్పబోనని మీడియాతో అన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి




**పెద్దశంకరంపేట, జూన్ 08 :** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణ ఖేడ్ క్యాంపు కార్యాయలంలో ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. పెద్ద శంకరంపేట మండలం టెంకటి గ్రామానికి చెందిన జింక కాశీరాం దవాఖాన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.27 వేలు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేశారు. నిజాంపేట మండలం నాదదర్ గ్రామానికి చెందిన చిన్న నాయకుని బాలయ్యకు రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనం అంజయ్య, గోవింద్, అడివప్ప, సాయిలు, రాంగొండ, నారాగౌడ్, రాజు, తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పంపాలి.. బడిబాట ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు



**పాపన్నపేట, జూన్ 8 :** మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో అత్యంత విద్యావంతులై, మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోటివేట్ చేస్తున్నారు.విద్యార్థులు ప్రభుత్వ బడులకి వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థానాదీషుల కోట ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజా గౌడ్, మంగ నరసింహులు, శ్రావణ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి



**అమరావతి :** ఏపీలోని అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. జిల్లాలోని డుంబ్రిగూడ మండలం గుంటసీమ గ్రామానికి చెందిన ముగ్గురు ఆదివారం ఉదయం చెరువులో ఈతకు వెళ్లారు.ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఊపిరాడక మృతి చెందారు.మృతులు కొర్ర సుశాంత్, కోతంగి పంచాయతీ బిల్లాపుట్ గ్రామానికి చెందిన గుంట భానుతేజ, సాయికిరణ్‌గా గుర్తించారు. సాయికిరణ్ వేసవి సెలవుల కారణంగా వారం క్రితం మేనమామ ఇంటికి రాగా ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి కేసీఆర్ నివాళులు.. ఉద్వేగానికి లోనైన బీఆర్ఎస్ అధినేత

**హైదరాబాద్:** సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళు లర్పించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. మాగంటి గోపీనాథ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం గోపీనాథ్ భార్య, పిల్లలను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. గోపీనాథ్ కుమారుడు వాత్యల్సనాథ్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. కష్టకాలంలో వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని చూసి కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. మాగంటి కుమారుడిని పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు.కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు కే ఆర్ సురేశ్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ జోగిన పల్లి సంతోష్ కుమార్, పువ్వాడ అజయ్, భాస్కర్ రావు, పద్మారావు గౌడ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పార్టీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి తదితర పార్టీ నేతలు మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారుకొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్ ఆదివారం ఉదయం 5.45 గంటలకు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో తుది శ్వాస విడిచారు. గురువారం సాయంత్రం (ఈ నెల 5న) తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్‌ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించారు.అప్పటి నుంచి హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతున్నారు.కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.అపస్మారక స్థితి నుంచి ఆయన బయట పడలేదు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం కన్ను



మూశారు.ఆయన భౌతిక కాయాన్ని మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తరలించారు.
మధ్యాహ్నం 3 గంటల తర్వాత జూబ్లీ హిల్స్‌లో మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు

# మోడల్ స్కూల్‌గా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల.. పెరుగుతున్న కొత్త ఆడ్మిషన్లు

**మంచాల, జూన్ 8:** కార్పొరేట్ పాఠశాలను తలదన్నే రీతిలో ప్రభుత్వం పాఠశాలను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో మంచాల మండలం ఆరుట్ల ఉన్నత పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేశారు. జిల్లా పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రీప్రైమరీ స్కూళ్లు అన్నీ ఒకే ప్రాంగణంలో ఉండటంతో ఈ స్కూల్‌ను మోడల్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేశారు.గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆరుట్ల పాఠశాల సందర్శించి, ప్రజల భాగ్యస్వామ్యంతో పాఠశాలను అభివృద్ధి చేస్తానని తల్లిదండ్రులకు వివరించారు. దీనితో పాఠశాల ఆవరణలో విద్యా కమిషన్ చైర్మన్ తోపాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు. ఉద్యోగస్తులతో ప్రత్యేక కార్యచరణ రూపొందించారు. ఎస్ఎంసీగా రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా గుర్తింపు పొందిన వరంగల్ జిల్లా మామిడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఆరుట్ల గ్రామస్థులను తీసుకెళ్లి చూపించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా కొంగర రావిరాల్లో ఉన్న ఒక ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలను కూడా పరిశీలించారు. దీంతో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా



కమిషన్ చైర్మన్ మురళి తోపాటు కమిటీ సభ్యులు సైతం ఇటీవల ఆరుట్ల పాఠశాలను సందర్శించి ఈ పాఠశాలను పబ్లిక్ స్కూల్‌గా నామకరణ చేసి ప్రత్యేక నిధులు కేటాయించారు.ఇంగ్లీష్ మీడియానికి ప్రవేశంతెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటులో భాగంగా ఆరుట్ల పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్థాయి నుంచే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టనున్నారు. డిజిటల్ తరగతులకు గాను గదుల నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. అదేవిధంగా పాఠశాల ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు కోసం జీఎంఆర్ సంస్థ ముందుకు వచ్చింది. అదేవిధంగా విశాలమైన క్రీడాస్థలానికి కూడా ఏర్పాటు చేశారు. 26 మందితో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయడంతో వారు గ్రామంలో చోరుగా ప్రచారం నిర్వహించడమే కాకుండా ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్లో చేర్పిస్తున్నారు. ఇప్పటికే పాఠశాలలో 570 మంది విద్యార్థులు ఉండగా ఈ సంవత్సరం పాఠశాల పునః ప్రారంభంలోపే మరో 400 మంది విద్యార్థులు చేరేందుకు అడ్మిషన్లు కూడా తీసుకుంటున్నారు. మొత్తం మీద తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న విద్యార్థులు కూడా ఆరుట్ల పబ్లిక్ స్కూల్లో చేరేందుకు చాలామంది క్యూ కడుతున్నారు

**పాఠశాలకు ఎస్ డి ఎఫ్ రూ 2 కోట్లు విరాళం**

ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమొక్రటిక్ ఫోరం సంస్థ విరాళంగా రెండు కోట్ల రూపాయలను ఇచ్చింది. ఈ నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇది గాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ 28 లక్షల రూపాయల నిధులు కేటాయించడంతో ఈ నిధులతో పాఠశాల ఆవరణలో సీసీ రోడ్లు, ప్రహరీ గోడ, లైబ్రరీ, క్రీడ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

# చేప మందు పంపిణీ షురూ.. భారీగా తరలివచ్చిన ఆస్తమా రోగులు

**హైదరాబాద్:** ఆస్తమాతో బాధపడుతున్న రోగులకు బత్తిని సోదరులు ప్రతి ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ప్రతి ఏడాది మృగశిర కార్తె సందర్భంగా బత్తిని కుటుంబ సభ్యులు చేప మందును పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. చేప ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా ఆస్తమా బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. చేప ప్రసాదం కోసం వచ్చిన ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈసారి 42 క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. 13 కౌంటర్ల ద్వారా ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. పోలీసులు భారీ బందోస్తు ఏర్పాటు చేశారు. కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిఘా పెట్టారు.ఆది సోమవారాల్లో జరుగనున్న ఈ కార్యక్రమం కోసం.. ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నది. నగరం నలుమూలల నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు 140 స్పెషల్ బస్సులను తిప్పుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జేబీఎస్, ఎంజీబీఎస్ నుంచి బస్సులను సిద్ధంగా ఉంచింది. ప్రయాణికుల కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్ పనులను పర్యవేక్షిస్తుండగా, జల మండలి మంచినీటి సరఫరా చేస్తున్నది. ఆదివారం ఉదయం 9 గంటలకు



ప్రారంభమైన చేప ప్రసాదం పంపిణీ, సోమవారం ఉదయం 9 గంటల వరకు కొనసాగనుంది. దీనికోసం మత్స్య శాఖ లక్ష చేప పిల్లలను సిద్ధంగా ఉంచింది.

# 12 గంటలకు కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం.. శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షుడు

**హైదరాబాద్:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. కేబినెట్‌లో ఎప్పటినుంచో ఖాళీగా ఉన్న ఆరు స్థానలలో గాను మూడు లేదా నాలుగు బెర్తులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదం తెలిపింది. ఇక కొత్త మంత్రులుగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), గడ్డం వివేక్ (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి) పేర్లు ఖరారయ్యాయి. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు అందింది. కొత్త మంత్రులు ఈ ఆదివారం మధ్యాహ్నం 12:19 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయిస్తారు.సామాజిక వర్గాల వారీగా చూస్తే, ఎస్సీ మాల సామాజిక వర్గం నుంచి వివేక్ పేరు ఖరారు కాగా, మాదిగ సామాజిక వర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు



అవకాశం లభించింది. బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరికి అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు నేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మరోవైపు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కొత్త మంత్రులకు, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న మంత్రులు వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు ఆయన అభినందనలు తెలియజేశారు. డిప్యూటీ స్పీకర్ కాబోతున్న రామచంద్ర నాయక్‌కు కూడా మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తుందని, అందుకే కులగణన చేసి బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ నూతన నియామకాలకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్.. కుర్మిద్దకు తరలింపు.. ఆందోళన చేస్తున్న మేడిపల్లి గ్రామస్తులు

**యాచారం, జూన్8:** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌ను తరలిస్తున్నారు. మేడిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఈ పీఎస్‌ను ఇప్పుడు కుర్మిద్దకు తరలించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది.గ్రీన్ ఫార్మాసిటీ ప్రాజెక్ట్ పరిధిలోని యాచారం, కందుకూరు, కడ్తాల్ మండలాలకు భద్రతను కల్పించడం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 జూన్‌లో ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. అనుకున్నదే తడవుగా అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో రాచకొండ కమిషనర్ సమక్షంలో యాచారం, కందుకూరు, కడ్తాల్ మండలాల పరిధిలోని 20 గ్రామాలు, వాటి అనుబంధ గ్రామాలను కలుపుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో అద్దె భవనంలో ”హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఠాణా”ను ఏర్పాటు చేసింది. సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు ఏఎస్సైలు, 20 మంది పోలీస్ సిబ్బందిని నియమించింది. అయితే దీన్ని కుర్మిద్దకు తరలించాలని అధికార యంత్రాంగం తాజాగా నిర్ణయించింది. కందుకూరు, కడ్తాల్ మండలంలోని దూర ప్రాంత ప్రజలకు అనుకూలంగా, అన్నివేళల్లో అందుబాటులో ఉండేందుకు ఠాణాను కుర్మిద్దకు తరలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనికోసం ఇప్పటికే ప్రణాళిక కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

**త్వరలో ఫార్మా పీఎస్ తరలింపు..**

మేడిపల్లి గ్రామంలో ఉన్న పీఎస్ కందుకూరు మండల ప్రజలకు దూరం కావడంతో అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని గ్రామాలకు మధ్యలో ఉండేలా పోలీస్ స్టేషన్‌ను కుర్మిద్ద గ్రామానికి తరలిస్తున్నారు. గతంలో కుర్మిద్దలోని ఓ అద్దె భవనంలో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేశారు. అదే భవనంలోకి ఇప్పుడు ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌ను మారుస్తున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పోలీస్ స్టేషన్‌కు సంబంధించి మరమ్మతు పనులు పూర్తి చేపట్టారు. మరో రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి కానున్నాయి. ఆ వెంటనే కుర్మిద్దకు ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌ను మార్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే మేడిపల్లి నుంచి పోలీస్ స్టేషన్‌ను తరలించవద్దని ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పీఎస్ పరిధిలోకి 19 గ్రామాలు**

హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి యాచారం, కందుకూరు, కడ్తాల్ మండలాలలకు చెందిన 19




గ్రామపంచాయతీలు వాటి అనుబంధ గ్రామాలు రానున్నాయి. యాచారం మండలం నుంచి మేడిపల్లి, నక్కర్త, నానక్‌నగర్, పిల్లిపల్లి,తాటిపర్తి,గొల్లగూడ,కుర్మిద్ద,మర్లకుంటతండా, కందుకూరు మండలం నుంచి సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల, ఉట్ల పల్లి, మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం, పంజాగూడ, మాలగూడ, బేగరికంచె, సార్లరావులపల్లి, సార్లరావులపల్లి తండా, బండమీది తండా, గుట్టలతండా, పోచమ్మగడ్డతండా, పోతుగడ్డతండా కడ్తాల మండలం పల్లెచెల్కతండాలను ఎంపిక చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..